క్లుప్తంగా

నాడు-నేడు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నాగరాజ

సోమల: మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాల, సోమల హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను శనివారం ఎంపీడీఓ నాగరాజ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని హెచ్ఎంలను ఆదేశించారు.అనంతరం నంజంపేట సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు,సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. జగనన్న సురక్షలో ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అనంతరం ఇదే పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న ఫారం ఫండ్ పనులను పరిశీలించారు.

పంటల బీమా జాబితా విడుదల

పుంగనూరు: పుంగనూరు వ్యవసాయశాఖ పరిధిలో 2022 ఖరీఫ్ పంటల బీమాకు సంబంధించి రైతుల జాబితాలను సంబంధిత ఆర్‌బీకేల్లో ప్రదర్శించినట్లు ఏడీ శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుంగనూరు మండలంలో 4,606 మందికి, చౌడేపల్లెలో 2,950, సోమల 568, సదుం 200, పులిచెర్ల 206, రొంపిచెర్ల 410, పెద్దపంజాణి 773 , గంగవరం మండలంలో 2,031 మందికి బీమా పరిహారం మంజూరైందన్నారు. డివిజన్ పరిధిలో 11,744 మందికి బీమా మంజూరైందని, రైతులు జాబితాలో వివరాలు తనిఖీ చేసుకోవాలన్నారు. జూలై 8న రైతు దినోత్సవం సందర్భంగా రైతుల ఖాతాల్లో నగదును ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జమ చేస్తారని తెలిపారు.

విత్తన శుద్ధి తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

రొంపిచెర్ల: సాగుకు ముందు విత్తన శుద్ధి చేస్తే నాణ్యమైన పంట దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి సుధారాణి అన్నారు. శనివారం జాతీయ నూనె గింజల పథకంలో భాగంగా వేరుశనగ పంట సాగుపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేసుకుని, దాని ఫలితాల అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. లోతుగా దుక్కులు చేయాలన్నారు. వేరుశనగ సాగుకు ముందు కిలో విత్తనాలను ఇమిడా క్లోప్రిడ్ 17.852 మందు 2 ఎంఎల్‌తో పిచికారీ చేయాలని తెలిపారు. వేరుశనగలో అంతర్ పంటగా కంది, అలసంద సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు.సేంద్రియ ఎరువులనే వాడాలన్నారు. ఏఈవో ఖాదర్‌వల్లీ, వ్యవసాయ సహాయకుడు వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భర్త కోసం భార్య ఆందోళన



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న సంధ్య

సోమల: భర్త కోసం భార్య రోడ్డె క్కి ఆందోళన చేపట్టిన సంఘటన శుక్రవారం రాత్రి 10-20 గంటల సమయంలో మండలంలోని పెద్దఉప్పరపల్లెలో చోటు చేసుకుంది. బాధితురాలి కథనం మేరకు వివరాలు.. తిరుపతికి చెందిన సంధ్యను మండలంలోని పెద్ద ఉప్పరపల్లెకు చెందిన యువరాజుతో ఐదేళ్ల కిందట రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాడు. తిరుపతిలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో సంధ్యకు భర్త అబార్షన్ చేయించాడు. ఏడాది నుంచి కనిపించకుండా మొహం చాటేశాడు. పలుమార్లు అత్త మామలను అడిగిన సమాధానం చెప్పేవారు కారు. శనివారం మరోసారి అత్తమామలను కలిసి ప్రశ్నించినా వారు స్పందించలేదు. దీంతో స్థానిక బస్టాండ్ వద్ద సంధ్య రోడ్డుపై కొద్దిసేపు బైఠాయించి ఆందోళన చేపట్టింది. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

7న పౌర సన్మానం



తులసీనాథం నాయుడు

పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తులసీనాథం నాయుడుకు కళామందిరం వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 7న పౌర సన్మానం చేయనున్నారు. తెలుగు భాషా సేవా రత్న బిరుదును ప్రదానం చేయనున్నట్టు పలమనేరు రచయితల సంఘం అధ్యక్షుడు బాలాజీ, గౌరవాధ్యక్షుడు మాధవ్, కోఆర్డినేటర్ కుమారస్వామి రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయులకు సత్కారం



పలమనేరు: మండలంలోని సంబార్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో పదేళ్లు ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళుతున్న శ్రీనివాసులు, ముద్దుకృష్ణ, లోకేష్‌ను శనివారం గ్రామస్తులు సన్మానించి, వారి సేవలను కొనియాడారు. సర్పంచ్ హంసవేణి, హెచ్ఎం హరిగోవిందయ్య, పీసీ చైర్మెన్ భాగ్యమ్మ పాల్గొన్నారు.

క్లీన్ మున్సిపాలిటీయే ధ్యేయం



చిరుధాన్యాలతో ముగ్గులు వేసి స్వాగతం పలుకుతున్న భాస్కర్‌రెడ్డి, శివకుమార్



పుంగనూరులో చెత్త తరలింపు ఆటోలను ప్రారంభిస్తున్న మంత్రులు పెద్దిరెడ్డి, కారుమూరి

పుంగనూరు: క్లీన్ మున్సిపాలిటీయే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నూతనంగా అందజేసిన 15 ఎలక్ట్రిక్ చెత్త తరలింపు ఆటోలను రాష్ట్ర మంత్రులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మెరుగుపరిచేందుకు ఆటోలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో స్వాగతం

పుంగనూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర మంత్రులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, కలెక్టర్ షణ్మోహన్, జేసీ శ్రీనివాసులు, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి , వ్యవసాయశాఖ ఏడీ శివకుమార్, ఏఈవో జయంతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం నిర్వహించారు. చిరుధాన్యాలతో ముగ్గులు వేసి స్వాగతం పలకడం ఆకట్టుకుంది.

వేకువనే పింఛన్ల పంపిణీ



పుంగనూరు ఉబేదుల్లాకాంపౌండులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మహబూబ్‌బాషా



సోమలలో పింఛన్ల పంపిణీ



కల్లూరులో..

పుంగనూరు: మున్సిపాలిటీ, మండలంలో శనివారం వేకువజాము నుంచే సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మున్సిపాలిటీలోని కొత్తపేటలో చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, మేలుపట్లలో వైస్ చైర్మన్ సీఆర్ లలిత పింఛన్లు పంపిణీ చేశారు. ఉబేదుల్లాకాంపౌండ్‌లో వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శులు మహబూబ్‌బాషా, ఇంతియాజ్‌ఖాన్ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని మంగళం గ్రామంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. వార్డుల్లో కౌన్సిలర్లు పూల త్యాగరాజు, అర్షద్‌అలి, నరసింహులు, రేష్మా, సాజిదాబేగం, రాఘవేంద్ర తదితరులు పంపిణీ చేశారు.

సోమల: మండల కేంద్రంలోని దర్గాగుట్టలో గృహసారథులతో కలిసి మండల కో-ఆప్షన్ సభ్యుడు మస్తాన్ సాహెబ్ శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ ఐలా సూరి, వైఎస్సార్‌సీపీ నేతలు వరదం రమణ,ఇక్బాల్ బాషా పాల్గొన్నారు.

రూ.పదివేలు పింఛన్ అందజేత

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు పంచాయతీ దిగువవీధికి చెందిన షేక్ ఖాదర్‌బాషాకు డయాలసిస్ పింఛన్ రూ.పదివేలను సర్పంచ్ షుకూర్ శనివారం అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి అహమ్మద్ పాల్గొన్నారు.

కుప్పంరూరల్: కుప్పం మండల పరిధిలోని ఒకటో తేదీ శనివారమే 90శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో జానకమ్మ తెలిపారు. వలంటీర్లు వేకువజాము నుంచి సాయంత్రం వరకు 90శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. మండల పరిధిలో 14,069 పింఛన్లు ఉండగా, మొదటి రోజు 12,018 పంపిణీ చేసినట్లు చెప్పారు. గుడ్లనాయనపల్లెలో వలంటీర్లు ఉదయం 7 గంటలకే పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారు. లబ్ధిదారులు పొలాల వద్ద ఉన్నా అక్కడికే వెళ్లి పెన్షన్లు ఇచ్చారు.

నేడు గడపగడపకు..

వి.కోట: మండలంలోని నెర్నిపల్లె సచివాలయ పరిధిలోని రామాపురంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొంటారని ఎంపీపీ యువరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న లోకేశ్వర్‌రావు

పెద్దపంజాణి: పెద్దపంజాణి తహసీల్దార్‌గా లోకేశ్వర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న హనుమంతు యాదమరికి బదిలీ అయ్యారు. శాంతిపురం నుంచి లోకేశ్వర్‌రావు ఇక్కడికి వచ్చారు.

రేపటి నుంచి గడపగడపకు..

గంగవరం: మండలంలోని జీడిమాకులపల్లె సచివాలయ పరిధిలో సోమ, మంగళవారాలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొంటారని ఎంపీడీవో తాజ్‌మస్రూర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి శనివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. సోమవారం జీడిమాకులపల్లెలో ఉదయం 9.30 గంటలకు సచివాలయ భవనం, ఆర్‌అండ్‌బి రోడ్డు, సీసీ రోడ్డును ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం జీడిమాకులపల్లె, కొంగోళ్లపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, హాజరు కావాలని తెలిపారు.

ఘనంగా డాక్టర్స్ డే



వైద్యాధికారి మురళీకృష్ణకు సన్మానం



పలమనేరులో వైద్యులకు సన్మానం

పెద్దపంజాణి: మండల కేంద్రంలో శనివారం ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు జంక్ ఫుడ్ వలన కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మురళీకృష్ణ, మురళిని సన్మానించారు. ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఎంపీ వైద్యులు సుబ్రమణ్యం, జాఫర్ బాషా, ప్రకాష్, మైనుద్దీన్, కిషోర్, రామచంద్రయ్య, రాధాకృష్ణ, హెచ్ఎం దేవరాజులు పాల్గొన్నారు.

పలమనేరు: డాక్టర్స్‌డే సందర్భంగా స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు డాక్టర్లను శనివారం సన్మానించారు. నరేంద్ర, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు హేమంత్ రెడ్డి

పలమనేరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లోనూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు హేమంత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలల్లో ఆయన రాష్ట్రంలో సాగుతున్న అభివృద్ధిని విద్యార్థులకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపు, కొత్త ఆలోచనలతో అన్ని రంగాలకు మేలు కలగుతోందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య, సేవా రంగాలు దేశంలోనే అగ్రస్థానంలోకి వెళ్లాయని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. తద్వారా ఆర్థికంగా కుటుంబాలు బలోపేతమవుతున్నాయని, అన్ని వర్గాల్లోనూ తలసరి ఆదాయం పెరగుతోందన్నారు. స్థానిక యూత్ నాయకులు అస్పత్ రెడ్డి. సైదు తదితరులు పాల్గొన్నారు.

అర్హుల చెంతకే సంక్షేమం



బైరెడ్డిపల్లెలో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప



రొంపిచెర్ల : పథకాల మంజూరు పత్రాల పంపిణీ



సదుం: సర్టిఫికెట్లు అందిస్తున్న నేతలు

బైరెడ్డిపల్లె: అర్హత ఉండీ ప్రభుత్వ పథకం అందని వారికి సైతం లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అతి పెద్ద కార్యక్రమం జగనన్న సురక్ష అని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పేర్కొన్నారు. మండలంలోని బైరెడ్డిపల్లె, ఆల్లపల్లె సచివాలయ పరిధిల్లో జగనన్న సురక్ష పథకం కింద శనివారం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కింద జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యూటేషన్, ఆధార్‌కు ఫోన్‌నంబర్ అనుసంధానం, కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు, కొత్త రేషన్ కార్డులు లేదా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించిన కుటుంబ వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల సేవలను అందిస్తారని జరుగుతుందన్నారు. ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ, సర్పంచులు వెంకటేష్, రమణారెడ్డి, ఝూన్సీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

పలమనేరు మండలంలో..

పలమనేరు : జగమర్లలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో వందకు పైగా సమస్యలను పరిష్కరించారు. ఈ కార్య క్రమం ప్రజలకు చాలా ఉపయుక్తంగా ఉందని ఎంపీపీ రోజా పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, సర్పంచ్ విజయ్, ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ కుప్పుస్వామి, అధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: గానుగచింత గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి సంక్షేమ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 292 మంది వివిధ రకాల పథకాలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీటిలో 228 దఖాస్తులను పరిశీలించి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను పంపిణీ చేశామన్నారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీడీవో రాజేంద్ర, తహశీల్దార్ అమరనాథ్, సర్పంచ్ హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు రమణమ్మ, వీఆర్వో ఎల్లప్ప, కార్యదర్శి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ

సదుం: ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష క్యాంపులో లబ్ధిదారులకు జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు తప్పక అందిస్తామన్నారు. 241 మందికి సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎంపీడీఓ వరప్రసాద్, తహశీల్దారు చంద్రశేఖర్, ఏఓ హరిప్రసాద్, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, ఎంఎల్ఓ బావాజీ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

రామకుప్పం: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజక వర్గ ప్రత్యేక అధికారి చిన్నారెడ్డి అన్నారు. రామకుప్పం సచివాలయం-1 పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం 11 రకాల సేవలకు సంబంధించి ధ్రువపత్రాలను అందజేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ, తహసీల్దార్ మురళీ, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల కో-కన్వీనర్ చంద్రారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కీలపట్లలో 299 సర్టిఫికెట్ల పంపిణీ

గంగవరం: మండలంలోని కీలపట్ల, గండ్రాజుపల్లి-1 గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కీలపట్లలో 395 దర ఖాస్తులకు గానూ 299మందికి, గండ్రాజుపల్లెలో 436 దరఖాస్తులకు గానూ 233 మందికి సర్టిఫికెట్లను అందజేసినట్లు ఎంపీడీవో తాజ్‌మస్రూర్ తెలిపారు. తహసీల్దార్ అమర్నాథ్, వైస్ ఎంపీపీ ఆదాంబాషా, సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు గంగులమ్మ, భాస్కర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధికారులకు సహకరించాలి

కుప్పంరూరల్: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ సుధీర్ కోరారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు అనిమిగానిపల్లెలో జగనన్న సురక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుధీర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా ఇంటి వద్దకు వచ్చి ఇస్తారని అన్నారు. అధికారులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు సహకరించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సిలర్ జయంతి, నోడల్ అధికారులు వేణుగోపాల్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.



రామకుప్పం : ధ్రువీకరణ పత్రాల అందజేత



కుప్పంరూరల్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్



పలమనేరు : జగమర్లలో సర్టిఫికెట్ల అందజేత

వందశాతం లబ్ధి

శాంతిపురం: కెనమాకులపల్లె-1, 2 సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపులు జరిగాయి. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి వంద శాతం పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని తెలిపారు. ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ నరసింహులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల పంపిణీ

చౌడేపల్లె: ఏ.కొత్తకోట సచివాలయంలో ఎంపీపీ రామమూర్తి, సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ , సర్పంచ్ రిజ్వానాతో శనివారం ఎంపీడీఓ సుధాకర్ జగనన్న సురక్ష ప్రారంభించారు. ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ నాగరత్న, అగస్తీశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్‌రెడ్డి, పీఆర్ డీఈ ప్రసాద్, తహశీల్దార్ మాధవరాజు, ఏఈలు రియాజ్, మణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

వి.కోట: మండలంలోని బైరుపల్లెలో సర్పంచ్ సీలమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 102 సమస్యలను పరిష్కరించారు. అంబేద్కర్ నగర్ సచివాలయ పరిధిలోని 97 సమస్యలను పరిష్కరించారు.

సమస్యల పరిష్కార వేదికే జగనన్న సురక్ష



పలమనేరు: ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- ప్రజలకు కాళ్లరిగేలా తిరిగే బాధ తప్పింది
- వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చిన సీఎం జగనన్న
- ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే వేదికలా జగనన్న సురక్ష కార్యక్రమం రూపకల్పన చేశారని ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీలో జగనన్న సురక్షను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ధ్యేయంతో వ్యవస్థలో మార్పులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను గంటలు లేదా రోజులో మంజూరు చేయనున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల్లో ఏదైనా ఓ సర్టిఫికెట్ కావాలంటే కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల వద్ద కెళ్లే బాధ ఇప్పుడు తప్పిందన్నారు. గత ప్రభుత్వాలు అసాధ్యం అనుకున్న వాటిని నేటి ప్రభుత్వం సుసాధ్యం చేస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని రీతిలో మన రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందన్నారు. అనంతరం 192 మందికి అవసరమైన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్నాకమాల్, కిరణ్, సచివాలయాల కన్వీనర్ కోదండరామయ్య, పలువురు కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగంగా చెత్తసేకరణ కోసం ప్రభుత్వం నుంచి అందిన ఎనిమిది ఎలక్ట్రిక్ వాహనాలను మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభించారు. అనంతరం పీఎం మత్స్య సంపద యోజన కింద నలుగురు లబ్ధిదారులకు రూ. 16లక్షలు విలువచేసే చేపలను నిల్వ ఉంచే ఐస్‌బాక్సులు కలిగిన మూడుచక్రాల వాహనాలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, మత్స్యశాఖ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు లేకున్నా గడపగడపకు వస్తా..



గడప గడపకు మన ప్రభుత్వంలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



ప్రశంసాపత్రాలను పొందిన వలంటీర్లతో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: సమస్యలు లేకపోయినా మీ కుటుంబ సభ్యుడిలా మీ ఇంటికి వచ్చి మీ బాగోగులు అడిగి తెలుసుకోవడం తన బాధ్యత అని ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. మున్సిపరిధిలోని 23 వార్డు సన్నిధి వీధి, పల్లివీధి, మారెమ్మగుడి, బజారువీధి, ఎంఎం రత్నం వీధి, జవిళివీధుల్లో శనివారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలున్నాయా అని అడిగారు. 90శాతం కుటుంబాల వారు తమకు ఎలాంటి సమస్యలు లేవని, ఈ ప్రభుత్వంలో సంతృప్తిగా ఉన్నామంటూ ఎమ్మెల్యేకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను ఈవార్డులో 336 గృహాలను సందర్శిస్తే చాలామంది తమకేమీ ఇబ్బందులు లేవని చెప్పడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శణమన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, ఏఎంసీ చైర్మెన్ హేమంత్‌కుమార్ రెడ్డి, వైస్ చైర్మెన్లు చాన్నాకమాల్, కిరణ్, సచివాలయాల కన్వీనర్ కోదండరామయ్య, వార్డు కౌన్సిలర్ శాంతిరమేష్ రెడ్డి, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పథకాల అమలులో వలంటీర్లే కీలకం

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర చాల కీలకమైందని ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ వలంటీర్లను శనివారం సన్మానించారు. ము న్సిపల్ పరిధిలో 208 మందికి సేవామిత్ర కింద రూ.21లక్షలు, ఐదుగురు వలంటీర్లకు సేవారత్న కింద రూ.లక్ష, ఓ సేవా వజ్రకు రూ. 30 వేలు పంపిణీ చేశారు. ప్రశంసాపత్రాలను అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, కమిషనర్ కిరణ్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత



నరికి వేసిన చింతచెట్లు

చౌడేపల్లె: చారాల సమీపంలో రోడ్డు పక్కన ఆలయానికి చెందిన చింతచెట్లును నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా నరికేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామ సమీపంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయానికి చెందిన చెట్ల ఫల సాయాన్ని ఏటా వేలం వేస్తూ ఆదాయాన్ని దేవస్థానానికి జమ చేసేవారు. ఈ చెట్లను కొందరు నరికి వేస్తున్నా అధికారులు మమూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో సకల వసతులు



పిల్లల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

పలమనేరు: ప్రభుత్వ బడుల్లో నాడు-నేడు కింద వసతులు బాగున్నాయని, ఉపాధ్యాయులు చదువు చెప్పడం బాధ్యతగా భావిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఎంఈవో లీలారాణి సూచించారు. మండంలోని జగమర్ల ఎస్టీకాలనీ పాఠశాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, విద్యాకానుకలు, స్మార్ట్‌టీవీ, మిడ్డే మీల్స్‌లను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభ రీతిన అర్థమయ్యేలా బోధన సాగాలని సూచించారు.